RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

బుధవారం 26 ఆగస్టు 2026 | ఎడిటర్ : ఈథ సుజాత | సంపుటి : 12 | సంచిక : 354 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



## ఆ వ్యక్తి భారత్ వ్యతిరేకి!

- రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన అనుమతులపై కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- అర్హతలేని వ్యక్తులను కలవాలనుకున్నారు
- రేవంత్‌రెడ్డిని కేంద్రం అడ్డుకుందని అనటం అర్ధరహితమన్న కిషన్‌రెడ్డి
- స్పష్టమైన కారణాల వల్లే విదేశాంగశాఖ అనుమతి ఇవ్వలేదని వెల్లడి
- సీఎం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచన

హైదరాబాద్

రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడం, ఈ అంశంపై హైదరాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ప్రభుత్వంపై సీఎం వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ఇలాంటి విషయాల్లో రాజకీయపరమైన వ్యాఖ్యలు చేయడం, రాజకీయాలు ఆపాదించడం సరికాదన్నారు. అమెరికా పర్యటనపై సీఎం చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డిని కేంద్రం అడ్డుకుందని అనటం సరికాదన్నారు. కేంద్రం అనుమతి రాకుండానే ఆదరాబాదరాగా ముఖ్యమంత్రి పర్యటన పెట్టుకున్నారని, - మిగతా3లో

## ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ


# రుణాలపై దృష్టి



- మూసీ ప్రాజెక్ట్ భూసేకరణ వేగవంతం చేయాలి
- అధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు
- మూసీ ప్రాజెక్ట్‌పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ల్యాండ్ పూలింగ్‌పై స్పష్టమైన విధానం రూపొందించాలని అధికారులకు ఆదేశం
- ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రుణాలపై దృష్టి పెట్టాలని కమిషనర్లకు సూచన

హైదరాబాద్

మూసీ ప్రాజెక్టు ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలోని బోధి పెవెలియన్‌లో మూసీ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష జరిపారు. మూసీ ప్రాజెక్ట్ కోసం భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు సీఎం తెలిపారు. ల్యాండ్ పూలింగ్‌తో పాటు ఎఫ్‌టీఎల్, - మిగతా3లో



## ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ఊతం

- 'దేశీయ సంస్థలకే డీఆర్‌డీఓ క్షిపణి టెక్నాలజీ'
- రాజ్‌నాథ్ సింగ్ కీలక నిర్ణయం
- డీఆర్‌డీఓ అభివృద్ధి చేసిన సంప్రదాయ క్షిపణి వ్యవస్థల టెక్నాలజీ బదిలీకి రక్షణ మంత్రి ఆమోదం
- దేశీయ తయారీ సామర్థ్యాలను మరింత పెంచడమే లక్ష్యం



## కులగణన ప్రశ్నలు తప్పుదోవ పట్టించేలా ఉన్నాయి

- మోదీకి ఖర్గే, రాహుల్ లేఖ
- కులగణనపై ప్రధాని మోదీకి ఖర్గే, రాహుల్ సంయుక్త లేఖ
- కులగణనలో తెలంగాణ, బిహార్ పద్దతిని పరిగణనలోకి తీసుకోవాలని సూచన
- రెండు రాష్ట్రాల్లో కులగణనలో అనుసరించిన విధానం స్పష్టంగా ఉందన్న ఖర్గే, రాహుల్



## డిజిటల్ పేమెంట్ జర్నీలో యూపీఐ టర్నింగ్ పాయింట్

- ప్రతి భారతీయుడు గర్వపడాలి: ప్రధాని మోదీ.. 2016లో ప్రారంభమైన యూపీఐకి పదేళ్లు
- 2025-26లో 24,162 కోట్లకు పైగా లావాదేవీలు
- 11 దేశాలకు విస్తరించిన భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ
- 2026 జులైలో రూ.29.87 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు

# ఓటర్లకు సర్ నోటీసులు



- 27 నుంచి సెప్టెంబర్ 20 వరకు విచారణ
- ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభం
- అప్పీల్ కోసం డీఈవో కార్యాలయాల్లో ప్రత్యేక సెల్ ఏర్పాటు
- నోటీసులు, ఓటర్ల విచారణపై కీలక మార్గదర్శకాలు

హైదరాబాద్

ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఓటర్లకు నోటీసుల జారీ ప్రక్రియ ప్రారంభమైంది. నోటీసులు అందుకున్న వారిని ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 20 వరకు ఎన్నికల అధికారులు విచారణ చేపట్టనున్నారు. నోటీసుల జనరేషన్, ప్రింటింగ్ ప్రక్రియ ఈ నెల 31 నాటికి పూర్తి కానుంది. ఈ మేరకు నోటీసుల షెడ్యూల్, ముద్రణ, పంపిణీ, ఓటర్ల విచారణపై సీఈవో కార్యాలయం తాజాగా కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. సర్‌లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల వారీగా గ్రామ, వార్డు సభలు జరగనున్నాయి. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించడంతో నోటీసులు అందుకునే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా తొలగించకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా ఎన్నికల అధికారులు ఈఆర్వో, బీఎల్‌వోలకు సంబంధిత సూచనలను పాటించాలంటూ ప్రత్యేక ఉత్తర్వుల ద్వారా - మిగతా3లో



## దేశంలో ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా ఉంది

- ఎస్‌ఐఆర్ నిర్వహించడానికి ధైర్యం, ఓటర్ల సహకారం అవసరం
- ఈసీఐ జ్ఞానేశ్ కుమార్
- ఎస్‌ఐఆర్‌పై కీలక వ్యాఖ్యలు చేసిన కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్
- ఎస్‌ఐఆర్ ప్రక్రియను నిర్వహించడానికి ఈసీకి ధైర్యం ఉండాలని వెల్లడి
- అందుకు ప్రజల నుంచి సహకారం కూడా అవసరమని అభిప్రాయం
- ఈసీకి ఓటర్ల నుంచి పూర్తి సహకారం లభించింది

# నిధుల కారణంగా ఒక్క పని కూడా ఆగకూడదు

- సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణకు యుద్ధ ప్రాతిపాదికన చర్యలు
- నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ సమస్యల పరిష్కారానికి ఎంత నిధులు అవసరమైనా ప్రభుత్వం తక్షణమే సమకూర్చేందుకు సిద్ధంగా ఉంది
- అధికారులు ప్రక్రియను పూర్తి చేసి టోకెన్లు సమర్పించండి
- నిధులు సమకూర్చే బాధ్యత మాపై వదిలేయండి



హైదరాబాద్

రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం-పునర్నిర్మాణం, అటవీ అనుమతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టిందని నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ అవసరాల కోసం దాదాపు రూ.6 వేల కోట్లు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్లు, చీఫ్ ఇంజినీర్లు, నీటిపారుదల, రెవెన్యూ శాఖల ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, ఆర్అండ్ఆర్, అటవీ అనుమతులు, పరిహారం చెల్లింపులు, పెండింగ్ ప్రక్రియలపై సమగ్రంగా సమీక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి - మిగతా3లో

మహాన్ న్యూస్

# జగత్ కృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా

**స్టేట్ ఇంచార్జ్ 25, ఆగస్టు** సంగారెడ్డి: తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టి వై జె ఎఫ్) రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ జగత్ కృష్ణ అలియాస్ లడ్డు జన్మదిన వేడుకలను సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించారు. టి వై జె ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జగత్ కృష్ణ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి వై జె ఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ లక్ష్మణ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కామగల్ల నరేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ గుప్తా తదితరులు పాల్గొని జగత్ కృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జగత్ కృష్ణ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన టి వై జె ఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పనిచేస్తామని అన్నారు.రి అరవింద్ జన్మదినాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని నార్సింగి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని దయం నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి పండ్లు, బ్రెడ్ అందజేశారు. ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ప్రజా సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను



కొనసాగిస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పితామహుడు బిపి మండల్ యాదవ్ జయంతిని



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక, తేది:25-8-2026** నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. నిర్మల్ జిల్లా కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా అధ్యక్షులు యాటకారి సాయన్న,మాట్లాడుతూ బీసీలకు ఈనాడు ఈ మాత్రం రిజర్వేషన్లు ఉన్నాయంటే కారణం బీపీ మండలే అని ఆయన అన్నారు. బహుజన సిద్ధాంతకర్త కాన్షీరామ్ ఆనాడు మండల్ కమిషన్ అమలు కోసం దేశమంతా బీసీల్లో చైతన్యం నింపి అప్పటి జనతా పార్టీతో ఒక పెద్ద యుద్ధం చేయడం వల్లనే మండల కమిషన్ కొంతమేరకు అమలై బీసీలకు ఆ మాత్రం సమాజంలో స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కమిటీ సభ్యులు రామగిరి రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ గొడుగు గంగాధర్ సుంకరి పోతన్న ఎం జె ఎస్ నాయకులు రాజన్న చిట్టి సాయన్న రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రాధా కమల్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

స్వర్గస్తులు రాధ కమల్ ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం రాధా కమల్ ముఖర్జీ గారి జననము, 7 డిసెంబర్ 1889 రోజున జన్మించినాడు మరణము 24 ఆగస్టు 1968 రోజున ఒక భారతీయ సాంఘిక శాస్త్రవేత్త ఆయన లక్నో విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్రం మరియు సాంఘిక శాస్త్రం ప్రొఫెసర్గా మరియు వైస్ ఛాన్సిలర్ గా పని చేసినారు రాధా కమల్ ముఖర్జీ పుట్టింది, 7 డిసెంబర్ 1889 ముర్షిదాబాద్ జిల్లా బెంగాల్ ప్రెసిడెంట్ ఇండియా ప్రస్తుతం పశ్చిమబెంగాల్ భారతదేశం




మరణము 24 ఆగస్టు 1968 వయస్సు 78 సంవత్సరములు భారత స్వాతంత్ర ఉద్యమంలో ముఖర్జీ ముఖ్యమైన మరియు నిర్మాణాత్మక పాత్ర పోషించాడు ఆయన 962లో భారత దేశ మూడవ అత్యున్నత కోర పురస్కారమైన పద్మ విభూషన్ను అందుకున్నాడు ముఖర్జీ పశ్చిమ బెంగాల్ లోని బరంపూర్ లో ఒక బారిష్టర్ కుమారుడు ఈ నగరం కోలకత్తాకు ఉత్తరాన సుమారు 150 కిలోమీటర్ల దూరంలో ఉంది అతను పాండిత్యం పై దృష్టి సారించిన కుటుంబంలో మరియు చరిత్ర సాహిత్యం చట్టం మరియు సంస్కృత గ్రంథాలకు అంకితమైన గ్రంథాలయంలో పెరిగాడు కృష్ణానగర్ కళాశాలలో చదివిన తరువాత అతను కలకత్తా విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రెసిడెంట్ కళాశాలలో అకాడమీ స్కాలర్షిప్ పొందాడు అతను 1920లో కలకత్తా విశ్వవిద్యాలయం నుండి తన పీహెచ్డీని సంపాదించాడు ఇతను ఇంగ్లీష్ మరియు చరిత్రలో ఆనర్స్ డిగ్రీలు పొందాడు వృత్తి విద్య ఆయన 1921 నుండి 1952 వరకు లక్నో విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్రం మరియు సామాజిక శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ గా పని చేశాడు జీవితాన్ని అర్థం చేసుకోవడానికి ముఖర్జీ అంతర్ విభాగా పద్ధతిని నొక్కి చెప్పారు భౌతిక శాస్త్రాలకు మరియు వ్యక్తుల అంశాలకు సంబంధించిన శాస్త్రాలకు మధ్య ఉన్న అడ్డంకులను తొలగించడానికి ముఖర్జీ ప్రయత్నించాడు 1900 ముఖర్జీ సామాజిక శాస్త్రంలో మార్గదర్శకుడు అతను ది ఇన్స్టిట్యూట్ నేషనల్ థియరీ ఆఫ్ ఎకానమిక్స్ అనే గ్రంథాన్ని రచించాడు ముఖర్జీ సమాజ సిద్ధాంతం నాగరికత విలువలను వివరించడానికి ప్రయత్నించింది ఒక రకంగా చెప్పాలంటే రాధా కమల్ విజ్ఞాన శాస్త్రంలో బహుళ విషయ విధానానికి మార్గదర్శకురాలు 1971లో ప్రచురించబడిన తన మరణ అనంతరం రచనతో ముఖర్జీ అష్టావక్ర గీత ప్రసంగాన్ని ఆంగ్లంలోకి అనువదించారు ఈరోజు ముఖర్జీ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్యన్న గారి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి

## బిపి మండల్ గారి జయంతి సందర్భంగా మాజీ ఐఏఎస్ చిరంజీవి గారి ఆధ్వర్యంలో బీసీఐఎఫ్ కార్యాలయంలో ఘన నివాళులు అర్పించిన కర్నాటి




ఈరోజు బీపీ మండల్ గారి 108వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించిన మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు మరియు వీరితో పాటు బీసీ పొలిటికల్ చైర్మన్ బాలుగొని బాలరాజ్ గౌడ్ గారు వీరిద్దరి ఆధ్వర్యంలో బీపీ మండల్ గారికి ఘనంగా నివాళులర్పించి సంతాపం ప్రకటించి జయంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది మరియు ఈ యొక్క సమావేశంలో చిరంజీవులు గారు బీపీ మండల్ గారి గురించి చాలా క్లుప్తంగా అందరికి అర్థమయ్యే విధంగా బీసీ రిజర్వేషన్ల గురించి బీపీ మండల్ గారు చేసిన కృషిని మరి వీరితో పాటు శరత్ యాదవ్ గారు కూడా బీసీల రిజర్వేషన్ల కోసం బీసీల వాటాల కోసం శరత్ యాదవ్ గారు చాలా కృషి చేసినారని వారిని కూడా స్మరించుకోవడం జరిగింది మరియు బాలగోని బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు చట్టసభలలో కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారంగా రాహుల్ గాంధీ గారు వారి యొక్క ప్రసంగంలో 42% బీసీల రిజర్వేషన్లు ఇస్తామని ఆ యొక్క కామారెడ్డి భారీ బహిరంగ సభలో వారి యొక్క ప్రసంగంలో వారు హామీ ఇవ్వడం జరిగింది మరియు అప్పటి పిసిసి అధ్యక్షుడు ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు కూడా 42% రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పడం జరిగింది మరియు బీసీ లము అందరము కూడా మూకుమ్మడిగా ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించడం జరిగింది 42% రిజర్వేషన్ వస్తుంది అనే ఉద్దేశంతో మూకుమ్మడిగా బీసీలు అందరూ కూడా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడం జరిగింది మరి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ యొక్క బీసీ రిజర్వేషన్లను పూర్తిగా మరుగున పడేసి బీసీల ముచ్చట లేకుండా రాహుల్ గాంధీ గారు మరియు ముఖ్యమంత్రి ఏనుమూల రేవంత్ రెడ్డి గారు మీ ఇద్దరు కూడా బీసీల విషయంలో బీసీలకు చాలా అన్యాయం చేశారని బీసీలు అందరు కూడా ఏకతాటిపై వచ్చి బీసీలకు రాజ్యాధికారమే సరియైన మార్గమని పెద్దలు మాజీ ఐఏఎస్ చిరంజీవులు గారు బిపి మండల్ జయంతి రోజున మరొక్కసారి తెలియజేయడం జరిగింది అక్కడికి వచ్చిన బీసీ నాయకులు బీసీ సంఘాల నాయకులు మేధావులు కవులు కళాకారులు ఉద్యమకారులు బీసీలు అందరు కూడా ముక్తకంఠంతో అక్కడ చేసిన నినాదం బీసీల మందిరం ఏకమై రాజ్యాధికారం కోసం మనమే నడుము బిగించి మనమే రాజ్యాధికారం సాధించుకొని బీసీ ముఖ్యమంత్రిని మనమే నిర్ణయించుకోవాలని అక్కడి సభ్యులందరూ వారి వారి ప్రసంగంలో తెలియచేయడం జరిగింది మరి ఈ యొక్క సమావేశంలో చిరంజీవి గారు ఒకే ఒక పిలుపుతో ఒకే ఒక ఫోన్ కాల్ తో సుమారు వందమంది రావడం చాలా సంతోషకరం చాలా అభినందనీయం మరి చిరంజీవి గారు వీరితోపాటు బాలగోని బాలరాజ్ గౌడ్ గారు గత రెండు సంవత్సరముల నుండి కాళ్లకు బలపాలు కట్టుకొని బీసీల కోసం పోరాడుతున్న బీసీ బిడ్డలు వీరిద్దరు కూడా జోడెడ్ల వలె ఎద్దుల బండికి ఒక ఇరుసు వలె రేయింబవలు పగలనక రేయనక ఎండనక వాననక ప్రతిరోజు ప్రతిదినం అనుదినం అనుక్షణం ప్రతి దినం ప్రతిక్షణం ప్రజల కోసం పరితపిస్తూ సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహమంటూ చిరంజీవి గారు వారి యొక్క కృషికి వారి యొక్క పట్టుదలకు నేను అభినందిస్తున్నాను చిరంజీవి గారి అభిమానిగా కర్నాటి మనోహర్ గా బీసీ ఉద్యమ నాయకునిగా మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి జై బీసీ జై జై బీసీ బీసీల ఐక్యత వర్ధిల్లాలి బీపీ మండల్ గారి ఆశయాలను సాధిద్దాం, మరియు ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యవక్తలు బిసిఐఎఫ్ చైర్ పర్సన్ మాజీ ఐఏఎస్ చిరంజీవి గారు, బీసీ పొలిటికల్ చైర్పర్సన్ బాలగోని బాలరాజ్ గౌడ్ గారు, గుజ్జ సత్యం, సుదగాని హరిశంకర్ గౌడ్, ఆ ఈ లి వెంకన్న గౌడ్, బైరి శేఖర్, ఓయు జెఏసి అవ్వారు వేణు, కివి గౌడ్, చామకూర రాజు, మా పద్మశాలి మహిళా నాయకురాలు రోజా, దుర్గయ్య గౌడ్, అంబాల నారాయణ గౌడ్, నేలపట్ల చంద్రశేఖర్ పద్మశాలి నల్లగొండ వీరందరూ పాల్గొని వారి వారి అభిప్రాయాలను వారి వారి ప్రసంగాలలో తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని ఇంత విజయవంతంగా జరిపిన మా బీసీ బిడ్డ మా పద్మశాలి బిడ్డ మా నేత బిడ్డ మా చేనేత బిడ్డ బీసీల కోసం 24/7 సేవలందిస్తున్న గౌరవ చిరంజీవి గారికి మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ చిరంజీవి గారి అభిమాని కర్నాటి మనోహర్ మహేశ్వరం బీసీ ఉద్యమ నాయకుడు

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీపీ మండల్ జయంతి ఘనంగా నిర్వహణ



ఈరోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు బీపీ మండల్ గారి 109 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీసీలకు సామాజికు న్యాయం, విద్యా--ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు బీపీ మండల్ చేసిన కృషి చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. బీసీల హక్కుల సాధన కోసం ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బీసీల జనాభా ప్రాతిపదికన న్యాయమైన వాటా, హక్కులు సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షులు అనుముల భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, సోన్ మండల అధ్యక్షులు మ్యాక ప్రేమ్ కుమార్ నాయకులు రమేష్, సత్యనారాయణ, రాజేష్, లక్ష్మీనారాయణ, కిషోర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రావణ మాసంలో బ్రహ్మేశ్వర్ ఆలయంలో అభిషేకం,అన్నదాన కార్యక్రమం.



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** నిర్మల్ జిల్లా కుబీర్ మండల ప్రతినిధి. మచ్చల మధు. శ్రావణ మాసం ఒక నెల ఉండడంతో భక్తులు ఉపవాసాలు ఉంటూ దేవున్ని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తూ ప్రతీ శని, సోమవారం ఉపవాసాలు ఉంటూ తాము చేసిన అల్ప హారాలను దేవునికీ అర్పిస్తూ అన్నదాన కార్యక్రమం చేశారు. తల్లి తండ్రి వాంఖడే బాలాజీ పాటిల్- సరస్వతి బాయి. శంకర్ పాటిల్ - ర్షబాయి దంపతులు, సాక్షి, గాయత్రి, త్రిలేషకుమార్. సంతోష్ పాటిల్- ఆల్కనంద, దంపతులు. అనిరుధ్, కృష్ణతేజ. అక్క, చెల్లెల్లు: చిత్రకల- మోహనరావు చవాన్. సురేఖ -దినకర్ పాటిల్ చంద్రకళ బాయి -వెంకట్రావు. రుచిక -రమేష్ పాటిల్ సత్వశిల -అతుల్ పాటిల్, కోడళ్ళు: అశ్విని, ప్రాజెక్త, ప్రత, అన్వి, ఉన్నతి. అల్లుళ్ళు : మనోజ్ పాటిల్, శ్రీనివాస్, అభిషేక్, అఖిలేష్, ప్రజ్వల్, అదిరాజ్ పాటిల్. మనవళ్లు-మనవరాళ్లు : అర్జున్, అయంష్, వేదాంష్, పృథ్వీక్, అశ్విక్, కల్కి, కృష్ణ ఈ సందర్భంలో పాల్గొన్నారు.

## ధర్మపురి అరవింద్ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ

**మహాన్ న్యూస్,,దుబ్బాక (నార్సింగిఊఆగస్టు 25:** ఇందూరు పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ జన్మదినాన్ని పురస్కరించుకుని మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని నార్సింగి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని దయం నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి పండ్లు, బ్రెడ్ అందజేశారు. ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదినం



సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ప్రజా సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవం.

**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక,** తేది :25-8-2026 నిర్మల్ జిల్లా కుబీర్ మండల ప్రతినిధి మచ్చల మధు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా పరిషత్




పాఠశాల ఆవరణలో చెడు మొక్కలను తొలగించి ప్రాణవాయువు అందించే మొక్కలను నాటడం వలన వాయు కాలుష్యం ను కాపాడుకోవడానికి వచ్చే కాలానికి అనుగుణంగా ఆక్సిజన్ అందించే విధంగా మొక్కలు ఉపయోగపడతాయి. ఈ విధంగా మొక్కలు నాటడం వలన వర్షాకాల శాతం పెరుగుతుంది అలాగే భూగర్భ జలాలు పెరిగి రైతులకు పంటలు పండించడానికి అనుకూలమైన వాతావరణం అందుతుంది. అందువలన కాలానికి అనుకూలమైన పంటలు పండించుకోవడానికి సరిపడే నీరు నిల్వ ఉండి రైతులకు లాభదాయకమైన పంటలు వేసుకోవచ్చు అందువలన ప్రతి ఒక్కరూ మొక్కలపై శ్రద్ధ చూపి మొక్కలను భద్రంగా ప్రతి ప్రతిరోజు నీరు పోస్తూ అందరూ మొక్కలు నాటాలి. ఈ వన మహోత్సవ కార్యక్రమంలో కుబీర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కందూర్ సాయినాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జి కళ్యాణ్, ఉపాధ్యాయుల బృందం పాఠశాల విద్యార్థులు తదితరులు ఈ సందర్భంగా పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.

మహాన్ న్యూస్

# గంగాధర్ గోపాల్ గాడ్గిల్ గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు స్వర్గీయ గంగాధర్ గార్గిల్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం గాడ్గిల్ గారి జననము 25 ఆగస్టు 1923 రోజున మరణము 15 సెప్టెంబర్ 2008 రోజున భారతదేశంలోని మహారాష్ట్రకు చెందిన ఒక మరాఠీ రచయిత మరియు విద్యావేత్త ఆయన 2023లో ముంబైలో జన్మించినాడు ముంబై విశ్వవిద్యాలయం నుండి అర్థశాస్త్రంలో మాస్టర్ డిగ్రీ పొందిన తరువాత ఆయన సీడెన్ హోం కళాశాలలో మరియు బొంబాయిలోని మరికొన్ని కళాశాలలో అర్థశాస్త్ర ప్రొఫెసర్గా పనిచేశాడు ఆయన 1964 నుండి 1971 వరకు ప్రసిద్ధ నర్సి మోంజి కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఎకనామిక్స్ కు మొదటి ప్రిన్సిపాల్ గా ఉన్నారు గాడ్గిల్ అర్థశాస్త్రం సాహిత్యం జీవిత చరిత్ర సాహిత్య విమర్శ మరియు యాత్ర రచనలలో ప్రచురుతమైన రచనలతో ఒక బహుముఖ ప్రజ్ఞాశాలి మరియు ఫలవంతమైన రచయిత యూఎస్ లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్ సౌత్ ఏషియన్ లిటరరీ రికార్డింగ్స్ ప్రాజెక్ట్ ఆయన ఆరు పుస్తకాల నుండి చదివిన రికార్డింగ్లను కలిగి ఉంది వారు తమ సేకరణ కోసం ఆయన 65 పుస్తకాలను కూడా సేకరించాడు ప్రొఫెసర్ గంగాధర్ గోపాల్ గాడ్గిల్ పుట్టింది 25 ఆగస్టు 1923 బొంబాయి ప్రెసి డెన్సి బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము 15 సెప్టెంబర్ 2008 రోజున వయస్సు 85 సంవత్సరములు ఆల్మామీటర్ బొంబాయి విశ్వవిద్యాలయం వృత్తులు రచయిత మరియు ఆర్థికవేత్త యజమాని సీడెన్ హోం కాలేజ్ ఎన్.ఎం కాలేజ్ గాడ్గిల్ 1988 నుండి 1993 వరకు న్యూఢిల్లీలోని సాహిత్య అకాడమీకి ఉపాధ్యక్షుడిగా మరియు జనరల్ కౌన్సిల్ సభ్యుడిగా పని చేసినారు ఆయన 1983 నుండి 1999 వరకు బొంబాయి మరాఠీ సాహిత్య సంగ్ అధ్యక్షుడిగా పని చేసినాడు సాహిత్య విజయాలు గాడ్గిల్ యొక్క తీక్షణమైన మేధస్సు అతని చంచల స్వభావం మరియు ప్రయోగాలు చేయాలనే తపన అతని సాహిత్య మరియు విశ్లేషణాత్మక ప్రక్రియలతో సహా అనేక విభిన్న శైలులలో రచనలు చేసేలా చేశాయి గాడ్గిల్ నవలలు యాత్ర కథనాలు నాటకాలు సాహిత్య విమర్శ పిల్లల కథలు మరియు పెద్ద సంఖ్యలో చిన్న కథలు రాశాడు అతని రచనలు హిందీ గుజరాతి ఉర్దూ కన్నడ మలయాళం మరియు టర్కిష్ సహా అనేక భాషల్లోకి అనువదించబడ్డాయి ఆయన అనేక ప్రక్రియలలో రచనలు చేసినప్పటికీ స్వాతంత్ర అనంతరం సంవత్సరాలలో మరాఠీ కథ ప్రక్రియలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడంలో మర్ధ్యకర్ వంటి ప్రముఖులతో కలిసి నవ కథ లేదా నూతన మరాఠీ కథ ప్రక్రియలు సాహిత్య వాస్తవికత అని ఒక కొత్త సంప్రదాయానికి సృష్టించడంలోనూ ఆయన ప్రసిద్ధి చెందాడు ఆయన కథలు సాధారణ మధ్యతరగతి మహారాష్ట్ర ప్రజల జీవితాలను సూక్ష్మత సున్నితత్వం మరియు మానసిక లోతుతో చిత్రిస్తాయి ఆయన మొదటి కథ ప్రియ అని మంజర్ 1941లో ప్రచురితమైంది తన జీవిత చరమాంకం నాటికి ఆయన 300కు పైగా కథలను పలు సంపుటాలలో ప్రచురించారు గమనిక కథా రచయితగా ఆయన చేసిన కృషి గురించి అదనపు సమాచారం అవసరం కావచ్చు అతని మొదటి నవలిక లిలిచే ఫూల్ 1955 జీవితంలో శారీరక మరియు భావోద్వేగా రూపాల్లో ఉండే ప్రేమ అనే ఇతివృత్తాన్ని అన్వేషిస్తుంది ఆమె తీసుకునే నిర్ణయాలు మరియు ఎదుర్కొనే సందీప్ గతలను వివరిస్తూ ఈ నవల మనసును వెంటాడుతుంది గాడిదలు రచించిన మరో ప్రధాన రచన అయిన దుర్గమ్య భారత స్వాతంత్ర పోరాటంలోని రాజకీయ నాయకుడైన లోకమాన్య బాలగంగాధర్ తిలక్ జీవిత చరిత్ర నవల ఆ కాలంలోని రాజకీయ సామాజిక సంక్షోభాలలో తిలక్ మూలాలను నిలబెడుతూ ఆయనను ఒక ధార్శకునిగా నాయకునిగా తీర్చిదిద్దిన గుణాలతో పాటు ఒక మనిషిగా ఆయనను ఇది చిత్రిస్తుంది దుర్గమ్మ జస్టిస్ ఎంజి రానాడే గోపాలకృష్ణ గోకలే గోపాల్ గణేష్ ఆగర్కర్ మరియు మహాత్మా గాంధీ వంటి స్వాతంత్ర పోరాటంలోని ఇతర నాయకుల వాస్తవిక చిత్రాలను కూడా ఆవిష్కరిస్తుంది గాడి గెలుపు తాను జన్మించిన నగరమైన బొంబాయితో గాఢమైన తీవ్రమైన అనుబంధం ఉండేది ఆయన బొంబాయిని ప్రేమించాడు దాని చరిత్రను అధ్యయనం చేశాడు మరియు దాదాభాయి నౌరోజీ వాల్చంద్ హిరాచంద్ విశ్వనాథ్ నారాయణ మండలిక్ వంటి అనేక ప్రముఖ చారిత్రక వ్యక్తుల జీవిత చరిత్రలో రాశాడు అవి మూనోగ్రాఫ్లుగా ప్రచురించబడ్డాయి ఆయన తరువాత కాలంలో రచించిన ఒక ప్రధానమైన ప్రతిష్టాత్మక చారిత్రక నవల ప్రారంభంలో 1800 ల ప్రారంభంలో ఒక ప్రముఖ ప్రజా నాయకుడైన జగన్నాథ్ శంకర్ సెట్ వ్యక్తిత్వం ద్వారా బొంబాయి చరిత్రను ఆయన సమీపించాడు ఈ జీవిత చరిత్ర నవల ఆయన జీవితాన్ని రచనలను 19వ శతాబ్దంలో నగరం యొక్క ముడిపెడుతుంది అంతేకాకుండా బొంబాయి ని ఒక ఆధునిక మహానగరం గా తీర్చిదిద్దడంలో సహాయపడిన జంషడ్జి జి జి భాయ్ భావుధాజీ లార్డ్ గవర్నర్ మౌంట్ స్టువర్ట్ ఎలిఫెంట్ స్టోన్ వంటి భారతీయ మరియు బ్రిటిష్ ప్రముఖులకు కూడా ఇందులో పాత్రలు చేర్పింది గాడ్గిల్ ఒక హాస్య రచయిత కూడా ఆయన చిన్న కథలు నాటకాలు వ్యాసాలు రాశాడు ఆయన ప్రత్యేకమైన హాస్యం వ్యంగ్యం నిర్విష వినోద్ లేదా విషరహిత హాస్యం ఆయన తన విషయాలను వ్యంగ్యంతో కూడిన కానీ ఆప్యాయమైన హాస్యంతో సంప్రదించేవారు మరియు కొన్నిసార్లు కల్పనలలోకి కూడా ప్రవేశించేవారు బందు అబుదాబుద్ధి అతని భార్య స్నేహలత మరియు




అతని స్నేహితుడు నాను గురించిన పుస్తకాల శ్రేణి ఎంతో ప్రియమైనది అని మహారాష్ట్రలోని కళాశాలలు మరియు సామాజిక కార్యక్రమాలలో ఏకాంత నాటకాలుగా ఇప్పటికీ ప్రదర్శించబడుతున్నాయి క్రేజీ బాంబే అనేది వ్యాసాల సంక నలం వీటిలో చాలావరకు ఇలస్టేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా పత్రికకు ఒక కాలంగా రాసినది ఇది ఆయన ప్రేమించే నగరానికి దాని నివాసులకు ఒక హాస్య భరితమైన నివాళి పిల్లల కథలు నాటకాలు గాడ్గిల్ అన్వేషించిన మరో ప్రక్రియ మూలచోర్ పడక్ టక్ వంటి తొలి ఏకాంక నాటకాలనుండి ఆయన తరువాతి కాలంలో రచించిన ఆశ్రయించే జులే వీరే వంటి ఆధునిక జానపద కథల శ్రేణి వరకు పిల్లల కోసం ఆయన రాసిన పుస్తకాలు ఒక రచయితగా ఆయనకున్న చమత్కారానికి ప్రతిబింబం గాడిగిల్ తన ఆత్మకథ ఏక ముగించే మహాభారతం కు గాను 1996లో సాహిత్య అకాడమీ పురస్కారాన్ని అందుకున్నాడు అందులో ఆయన తన జీవితంలోని సంఘటనల కంటే ఎక్కువగా ఒక రచయితగా తన ఎదుగుదల మరియు పరిజ్ఞానాన్ని వివరించారు గాడ్గిల్ ఆత్మకథలు ఆయన సమకాలికులు మరియు స్నేహితులైన రచయితలు కవుల సజీవ చిత్రలు ఉన్నాయి ఈరోజు గాడ్గిల్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్యన్న గారి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి

# బీపీ మండల్ గారి జన్మదినం సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు బందేశ్వరి ప్రసాద్ మండల్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 25 ఆగస్టు రోజున జయించినాడు బిందేశ్వరి ప్రసాద్ మండల్ 1918 నుండి 1982 భారత దేశ పార్లమెంటు సభ్యుడు సంఘసంస్కర్త అతను రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ మండల్ కమిషన్ గా సుపరిచితం మండల కమిషన్కు చైర్మన్గా వ్యవహరించాడు అతను ఉత్తరప్రదేశ్లోని సహర్సాలో అత్యంత ధనికులైన యాదవ్ జమీందారీ భూస్వాములు కుటుంబంలో జన్మించినాడు కమిషన్ భారతదేశంలోని ప్రజలలో ఒక భాగాన్ని అధర్ బేస్ వర్డ్ క్లాసెస్ ఒబీసీగా ఇతర వెనకబడిన కులాలు గా నివేదిక ప్రకారం నివేదించింది భారతీయ రాజకీయాలలో తక్కువగా ఉన్న బలహీన వర్గాల కోసం పాలసీ పై తీవ్రమైన చర్చ ప్రారంభమైంది, 7 బీహార్ ముఖ్యమంత్రి పదవి కాలం, 1 ఫిబ్రవరి 1968 నుండి, 2 మార్చ్ 1968 వరకు భారతదేశ పార్లమెంటు సభ్యుడు మద్నేపుర నియోజకవర్గ లోక్సభ సభ్యుడు పదవీకాలం 1967 నుండి 1972 వరకు వ్యక్తిగత వివరాలు బిపి మండల్ బందేశ్వరి ప్రసాద్ మండల్ బీహార్ లోని బనారస్లో ఒక యాదవ కుటుంబంలో 1918 ఆగస్టు 25న జన్మించినాడు మాదేపుర జిల్లాలోని మరో గ్రామంలో పెరిగాడు మండే పురంలో మండల్ తన ప్రాథమిక విద్యని దర్భంగా లో ఉన్నత పాఠశాల విద్యని పూర్తి చేశాడు పాట్నా కాలేజీలో ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు తర్వాత పై చదువులకై అతను రెసిడెన్సి కళాశాల కలకత్తాలో చేరిండు దురదృష్టవశాత్తు ఇంట్లో కొన్ని అనివార్య కారణాల పరిస్థితి వలన అతను తన చదువుకి విడిచి పెట్టవలసి వచ్చింది మండల్ తన 23 ఏళ్ల వయసులో జిల్లా కౌన్సిల్ కి ఎన్నికయ్యారు 1945 నుండి 1951 మధ్యకాలంలో మాదేపుర డివిజన్లో జిహెచ్ఎం తీసుకోకుండా నే జ్యుడిషియల్ మెజిస్ట్రేట్గా పని చేసినాడు అతని రాజకీయ జీవితం భారత జాతీయ కాంగ్రెస్లో మొదలైన 1952లో మొదటిసారి బీహార్ అసెంబ్లీకి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు అధికార పక్షంలో ఉండి బీహార్ లోని బలహీనవర్గ కుర్మిలపై అగ్రవర్ణ రాజపుత్రులు దాడి చేయడానికి నిరసించాడు 1965లో తన నియోజకవర్గంలో భాగమైన గ్రామమైన పామాలో మైనార్టీలు దళితులపై పోలీసులు చేస్తున్న అత్యాచారాలపై మాట్లాడని కోరినప్పుడు అధికారపక్షంలో ఉండి ఈ అంశంపై మాట్లాడకూడదు అని ముఖ్యమంత్రి ఆదేశిస్తే తన మనస్సాక్షిని చంపుకోలేక తను నమ్మిన విలువల కోసం ప్రతిపక్ష పాత్ర నిర్వహించడానికి సిద్ధమై సంయుక్త సోషలిస్ట్ పార్టీ ఎస్ ఎస్ పి లో చేరాడు ఎస్ ఎస్ పి రాష్ట్ర పార్లమెంటరీ బోర్డ్ చైర్మన్గా నియమించబడ్డాడు 1967 లో జరిగిన ఎన్నికలలో ఎస్ ఎస్ పి అభ్యర్థుల ఎంపికపై ఆయన చేసిన కృషి ఆయన ప్రచారం వల్ల 1962లో కేవలం 7 సీట్లు కలిగిన ఆ పార్టీకి 1967లో 69 సీట్లు వచ్చాయి బీహార్లో మొట్టమొదటి కాంగ్రెస్ ఇతర ప్రభుత్వం ఏర్పడింది అతను




పార్లమెంటు సభ్యుడు అయినప్పటికీ మంత్రివర్గంలో చేర్చారు ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేశాడు కానీ పార్టీలో ప్రభుత్వములో కొన్ని విభేదాలు రావడంతో కాంగ్రెస్ పార్టీ బయట నుండి మద్దతు ఇవ్వడంతో 1968 ఫిబ్రవరి 1వ తేదీన అతను బీహార్ రాష్ట్ర రెండవ భీష్మ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించినాడు కాంగ్రెస్ పార్టీ మద్దతు తీసుకుంటూనే రాజీ పడకుండా రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతల అవినీతిపై అయ్యర్ కమిషన్ వేసి విచారణ చేయించాడు ఆ కమిషన్ నివేదికను బయలుపరచకుండా అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ స్వయంగా పొత్తిడి తీసుకువచ్చింది ప్రధానితో అతను మాట్లాడానికి నిరాకరించడంతో ప్రభుత్వం పై అవిశ్వాస తీర్మానం పెట్టి నెగ్గడంతో 30 రోజులకే మండల తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది అతను తరచూ తన మంత్రులకు ఓట్లను సంపాదించడానికి కులపరమైన విజ్ఞప్తి సహించవచ్చు కానీ ప్రభుత్వాల నిర్ణయాలలో ఏ కులతత్వాన్ని సహించవద్దు అని చెప్పే మండల్ తన ప్రభుత్వంలో పరిపాలనలో ఎక్కడ కులతత్వాన్ని ప్రదర్శించకుండా పాలించినాడు 1967 మార్చ్ 5వ తేదీన అతను సోషిద్ దళ్ అన్నగారు ప్రజల పార్టీ ని స్థాపించాడు 1967 నుండి 1970 వరకు లోక్సభ సభ్యులుగా ఉన్నాడు 1972లో శాసనసభకు తిరిగి ఎన్నికయ్యారు 1972లో అప్పటి బీహార్ ముఖ్యమంత్రి పాండే మిథిలా యూనివర్సిటీ పేరుతో అందులో కింది ఉద్యోగి నుండి వైస్ ఛాన్సర్ వరకు ఒకే కులం వారితో నింపాలనే ప్రయత్నాలని వ్యతిరేకించాడు ఆ తరువాత 1974లో శాసనసభ్య సభ్యత్వానికి రాజీనామా చేసి జయప్రకాష్ నారాయణ నేతృత్వంలోని నడుస్తున్న అవినీతి వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారు 1977లో జనతా పార్టీ తరపున లోక్సభకు ఎన్నికై 1979 వరకు కొనసాగినాడు ఎమర్జెన్సీ తరువాత ఏర్పాటైన జనతా ప్రభుత్వం ఇందిరాగాంధీని డిబార్ చేయాలని అధికార పార్టీ సభ్యులు తెచ్చిన తీర్మానాన్ని మండల్ వ్యతిరేకించాడు మండల తన రాజకీయ జీవితంలో సోషలిస్టు రాజకీయ ఆలోచనపరుడుగా పనిచేశాడు మండల్ కమిషన్ 1978 డిసెంబర్లో మురార్జీ దేశాయ్ ఐదుగురు సభ్యులు గల పౌర హక్కుల కమిషన్ వేశాడు దీనిని మండల్ చైర్మన్ గా వ్యవహరించారు అతని కమిషన్ నివేదిక 1980 డిసెంబర్ 31 లో పూర్తి అయింది అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో ఇతర వెనుకబడిన తరగతుల ఓ బి సి అభ్యర్థులకు రిజర్వ్ సీట్లను ఒక నిశ్కృతి ప్రకారం కేటాయించాలని సిఫారసు చేశాడు కమిషన్ నివేదిక ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పరిశీలనలోకి వచ్చింది కానీ హామీలు జరగలేదు ఒక దశాబ్దం తర్వాత ప్రధానమంత్రి విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ఈ సిఫార్సులను ఆమోదించాడు వ్యక్తిగత జీవితం అతను 1982 ఏప్రిల్ 13న మరణించినాడు అతని భార్య సీతా మండల్ వారికి ఐదుగురు కుమారులు ఉన్నారు వారు రవీంద్రనాథ్ యాదవ్, సచింద్రనాథ్ యాదవ్, మణిందర్ కుమార్ యాదవ్, తిరేంద్రనాథ్ మండల్, జ్యోతి త్రినాథం యాదవ్, అతనికి రేణు సింగ్ వీణ మండల్ అని ఇద్దరు కుమార్తెలు ఉన్నారు భారత ప్రభుత్వం 2001లో అతనికి గౌరవార్థం ఒక పోస్టల్ స్టాంప్ ను విడుదల చేసింది 2007లో స్థాపించబడిన ఒక కళాశాలను బీపీ మండల్ ఇంజనీరింగ్ కళాశాల అని నామకరణం చేశారు ఈరోజు బీపీ మండల్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరి కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ కర్నాటి మనోహర్ మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తండా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి

# దేవులపల్లి రామానుజయ రావు గారి జయంతి సందర్భంగా అభినందనలు ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్




ఈరోజు స్వర్గస్తులు దేవులపల్లి రామానుజ రావు గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం దేవులపల్లి రామానుజ రావు ప్రముఖ పాత్రికేయుడు పత్రిక సంపాదకుడు ఆంధ్ర సాహిత్య సంస్కృతిక ఉద్యమ నిర్మాత ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రథమ కార్యదర్శి తెలంగాణ విముక్తి పోరాటంలో అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని పోరాడిన సాహితీ కారుడు ఆయన తెలంగాణలో శోభ గోల్కొండ పత్రికలకు సంపాదకుడిగా సురవరం ప్రతాపరెడ్డి తరువాత అంతటి సాహిత్య సేవ చేసిన సాహితీకారుడు సహజ తెలుగు భాషలో పాండిత్యం సంపాదించి చిత్తశుద్ధితో తెలుగు భాష సేవలో నిమగ్నమై ఫలితాలు సాధించిన తెలుగు భాష సాధకుడు 1950 నుండి 1979 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం సినీ సిండికేట్ సభ్యుడుగా ఉన్నాడు ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం కేంద్రసాహిత్య అకాడమీ లలో మూడు దశాబ్దాలకు పైగా ప్రగాఢ అనుబంధ నేర్పరచుకున్నాడు తెలుగు భాష రచనల పరివాప్తికి మిక్కిలి కృషి చేశాడు గోల్కొండ పత్రిక సంపాదకుడిగా పనిచేశాడు జననము 25 ఆగస్టు 1917 దేశాయిపేట చదువు బి ఏ ఎల్ ఎల్ బి కళాశాల నిజాం కళాశాల బిఏ నాగపూర్ విశ్వవిద్యాలయం ఎల్.ఎల్.బి వృత్తి పాత్రికేయుడు పత్రిక సంపాదకుడు తల్లితండ్రులు వెంకట చలపతిరావు తండ్రి అండాలమ్మ తల్లి బంధువులు దేవులపల్లి ప్రభాకర్ రావు తెలుగు ఇంగ్లీష్ ఉర్దూ భాష ప్రవీణుడు వక్త పరిశోధకుడు తెలుగు సాంస్కృతి మీద మెండుగా అభిమానం ఉన్నవాడు జీవిత విశేషాలు రామానుజరావ్ గారు ఆగస్టు 25 1917 లో వరంగల్ పట్టణ సమీపాన ఉన్న దేశాయిపేట గ్రామంలో వెంకట చలపతిరావు అండాలమ్మ దంపతులకు ప్రథమ సంతానంగా జన్మించినాడు చిన్నతనంలోని వంగపాడుకు దత్తతగా వచ్చాడు ప్రాథమిక విద్యాభ్యాసం ఇంటివద్దని పూర్తి చేశాడు. హైస్కూల్ విద్య కోసం 9వ తరగతిలో హనుమకొండ పాఠశాలలో చేరాడు అప్పట్లో తెలుగులో విద్యాబోధన లేదు కేవలం ఉర్దూ ఆంగ్లం భాషలో మాత్రమే బోధన సాగేది రామానుజ రావు ఆంగ్ల మాధ్యమంలో చదువుకున్నాడు 1939లో మద్రాసు విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న నిజాము కళాశాల నుండి బీఏ పట్టభద్రుడు అయినాడు తరువాత 1942 నుండి 1944 మధ్యకాలంలో నాగపూర్ విశ్వవిద్యాలయం నుండి ఎల్ఎల్బి పట్టా సాధించారు అక్కడి డాక్టర్ నటరాజ రామకృష్ణ గారితో పరిచయం ఏర్పడింది రామానుజ రావు 16 గ్రంథాలు రాయడమే కాక పెక్కు సంస్థలకు తన సేవలను అందించాడు 22 సంస్థలతో ప్రత్యక్ష పరోక్ష భాగస్వామ్యం కలిగి ఉండటమే గాక విద్యారంగంలోనూ ఉస్మానియా యూనివర్సిటీలోనూ అనేక పదవులను సమర్ధవంతంగా నిర్వహించాడు తెలుగు రచయిత జర్నలిస్టు దేవులపల్లి ప్రభాకర్ రావు ఇతనికి సోదరుడు సహకార రంగా వ్యాపార సంస్థ డైరెక్టర్ గా సాధారణ భీమా సంస్థ డైరెక్టర్ గాను పనిచేశాడు రాష్ట్రంలోని అనేక గ్రంథాలయాలకు పాలక సభ్యుడిగా వ్యవస్థాపకుడిగా పరిపాలకుడిగా తన విలువైన సేవలను అందించాడు హైదరాబాద్ రాష్ట్ర విమోచన ఉద్యమంలో పాల్గొన్న 1960 1962 మధ్య కాలంలో రాజ్యసభ సభ్యుడిగాను ఉన్నారు డాక్టర్ రామానుజ రావు గారి దేశ అభిమానం వారిలోని కవితా శక్తిని జాగృతం చేసి పొంగింపజేసింది పచ్చ తోరణం వారి పద్యరూపం దేశాభిమానానికి హృదయమైనా ఉదాహరణం జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరియసి అన్నట్టు వారు ఓరుగల్లు మీద వ్రాసిన కావ్యం తెలుగు సాహిత్యంలోని ప్రబోధ కవితా శాఖలో వెలువడిన విలువైన కళాఖండంగా కావ్య విమర్శకులు గుర్తించారు అందులోని ఐదు సీస పద్యాలు పంచరత్నాలు ఓరుగల్లు కోటను దర్శించి సమయంలో సాహితీపరులు ఆ పద్యాలను స్మరించుకుంటూ పులకిస్తూ ఉంటారు డాక్టర్ రామానుజారావు మా ఊరు గళ్ళు అని వ్యాసం కూడా వ్రాశారు పద్యాల్లో ఎంత ఆవేశాన్ని అర్థతను ప్రదర్శించారు మాటల్లో కూడా అంత ఆత్మీయతను దాధ్యాత్మికను ప్రకటించారు సాహితీ సేవలు 23 మే 1943 రోజున ఏర్పడ్డ ఆంధ్ర సార్వస్వత పరిషత్తులో ఆయనకు మొదటి నుంచి అనుబంధం ఉంది 1944లో దానికి కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన తరువాత 1947లో కార్యదర్శి అయ్యాడు 1952లో తొలిసారి అధ్యక్షుడై మధ్యలో కొంత విరామం తప్ప చనిపోయేదాకా అధ్యక్షుడుగా వ్యవహరించాడు ఆయన సారథ్యంలో సారస్వత పరిషత్తు స్వాతంత్రానికి ముందు తర్వాత తెలుగు భాష అభివృద్ధికి విశేష కృషి చేసింది 1953లో ఆలంపురంలో ఆయన నిర్వహించిన ఆంధ్రసారస్వత పరిషత్తు సప్తమ వార్షికోత్సవాలకు హైదరాబాద్ నుంచి ప్రత్యేకమైన రైలు నడిపారు అప్పటి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఈ సమావేశాలను ప్రారంభించడమే కాక రెండు రోజులపాటు హాజరయ్యాడు నిజాం హాయంలో తెలుగులో విద్యా బోధన జరిగేది కాదు అటువంటి సమయంలో ఈయన సారస్వత పరిషత్ ద్వారా తెలుగులో ప్రవేశ విశారద లాంటి పరీక్షలు నిర్వహించేవారు తెలుగు మాధ్యమ పాఠశాలలను ప్రారంభమైన తరువాత ఈ పరీక్షలు ఉత్తీర్ణులైన వారు ఉపాధ్యాయుల కొరతను తీర్చగలిగారు ప్రవేశ పరీక్షలు ఉత్తీర్ణులైన వారిని ప్రాథమిక పాఠశాలలోనూ విశారద పరీక్షలు ఉత్తీర్ణులైన వారిని ఉన్నత పాఠశాలలోనూ ఉపాధ్యాయులుగా నియమించేవారు గౌరవ పదవులు 1945 మరియు 1946లో వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నారు సురవరం ప్రతాపరెడ్డి గారి ఆహ్వానం మేరకు గోల్కొండ పత్రిక ఉపసంపాదకులుగా పనిచేశారు 22 ఏళ్ల గోల్కొండ పత్రికలు సంపాదకీయం వ్రాసినారు, 1960 మరియు 1962లో సాహిత్య ప్రతినిధిగా రాజ్యసభ సభ్యుడిగా పని చేసినాడు, 1950 నుండి 1979 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం సి నీట్ సభ్యుడుగా ఉన్నారు మూడు పర్యాయాలు కార్యనిర్వాహన యాక్టింగ్ కులపతిగా వ్యవహరించాడు హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యుడిగా పనిచేశాడు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం కార్యనిర్వాహక సంఘ సభ్యుడుగా ఉన్నారు తెలుగు విశ్వవిద్యాలయం సినిటు సభ్యునిగా కొంతకాలం పనిచేశాడు రెండు మూడు ఏళ్లు పాటు హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం నిర్వహణ సంఘ సభ్యుడిగా పనిచేశాడు, 1990లో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పట్టా అందుకున్నాడు సంపాదకీయం వహించిన రచనలు, శోభ సాహిత్య మాస పత్రిక, గోల్కొండ దినపత్రిక 1948 నుండి 1964 వరకు, గురజాడ శతాబ్ద వార్షికోత్సవ సంచిక 1962 నుండి 1964 వరకు, రవీంద్రనాథ్ ఠాగూర్ శత వార్షికోత్సవ సంచిక, తెలుగు మహాసభల ప్రత్యేక సంచిక 1981 ఈరోజు దేవులపల్లి రామానుజ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శు భాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోరు కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి

# ఉష విజయ రాఘవన్ గారి జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్

ఉష విజయ రాఘవన్ జననము 1961 ఒక భారతీయ జీవశాస్త్రవేత్త ఆమె ఇండియన్ ఇన్స్టిట్యూట్ సైన్స్ లోని మైక్రో బయాలజికల్ మరియు సెల్ బయాలజికల్ విభాగంలో అధ్యాపకురాలు ఆమె ప్రధాన పరిశోధన ఆసక్తులు అను జన్ను శాస్త్రం మొక్కల అభివృద్ధి ఉషా విజయ రాఘవన్ పుట్టింది 1961 వయస్సు 64, లేదా 65, ఆల్మామీటర్ ఢిల్లీ విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ చండీఘర్ దీనికి ప్రసిద్ధి చెందింది జీవిత భాగస్వామి కే విజయ రాఘవన్ శాస్త్రీయ వృత్తి పని ప్రదేశాలు ఇండియన్ ఇనిస్ట్యూట్ ఆఫ్ సైన్స్ ఆమె విజన్ ఇన్ సైన్స్ లో చోటు సంపాదించారు విద్య ఉష విజయ రాఘవన్ ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి తన బిఎస్సి ఆనర్స్ మరియు చండీగఢ్లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ పి జి ఐ నుండి తన ఎంఎస్సీ పట్టాలను పొందారు ఆమె కాలిఫోర్నియా ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ జే అబిల్సన్ తో కలిసి ఈస్ట్ మాలిక్యులర్ జెనెటిక్ పై తన డాక్టరేట్ అధ్యయనాలు చేశారు ఆ తర్వాత ఆమె ప్రొఫెసర్ ఈమెయ రోబిట్తో పోస్టు డాక్టరోల్ ఫెలో గా మొక్కల జన్ను శాస్త్రం పై పనిచేశారు అక్కడ ఆమె పా పుష్పించడాన్ని నియంత్రించే జన్యులపై తన పరిశోధనలు ప్రారంభించారు? భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత ఆమె బెంగుళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఐ ఐ ఎస్ సి లో అధ్యాపక పదవిని 1990లో చేపట్టారు అక్కడ ఆమె ఇప్పుడు మైక్రో బయాలజీ మరియు సెల్ బయాలజీ విభాగంలో ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు ఐ ఐ ఎస్ సి లోని ఆమె పరిశోధన బృందం ఈస్టులు మరియు మొక్కలలో జన్యు కార్యకలాపాలు ఎలా నియంత్రించబడతాయో అర్థం చేసుకోవడానికి మాలిక్యులర్ జెనెటిక్స్ మరియు ఫంక్షనల్ జునామిక్స్ ఉపయోగిస్తుంది ఖరీదు ఆమె 1990లో బెంగళూరులోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో అధ్యాపకురాలిగా చేరారు మరియు ప్రస్తుతం ఆమె మైక్రోబయాలజికల్ మరియు సెల్ బయాలజీ విభాగంలో ప్రొఫెసర్ గా ఉన్నారు ఐ ఐ ఎస్ సి లోని ఆమె పరిశోధన బృందం ఈస్టులు మరియు మొక్కలలో జన్మి కార్యకలాపాలు ఎలా నియంత్రించబడతాయో అర్థం చేసుకోవడానికి మాలిక్యులర్ జెనెటిక్స్ మరియు ఫంక్షనల్ మిక్స్ ను ఉపయోగిస్తుంది ఐఐ ఎస్ సి లో చేరినప్పటి నుండి పుట్టించడం మరియు మొక్కల స్వరూపాన్ని నియంత్రించే జన్యులను అధ్యయనం చేయడం విజయ రాఘవన్ పరిశోధన లక్ష్యాలలో ఒకటి అవార్డులు మరియు గౌరవాలు, విజయ రాఘవన్ తన పనికి గుర్తింపు పొందారు ఆమె సాధించిన విజయాలలో కొన్ని, డి బి టి బయోసైన్స్ అవార్డు, యూకే లోని ది వెల్కమ్ ట్రస్ట్ వారి అంతర్జాతీయ సీనియర్ రీసెర్చ్ ఫెలోషిప్, జేసీ బోస్ ఫెలోషిప్, 2007 లో బెంగళూరులోని ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సో ఫెలోషిప్, భారత జాతీయ సైన్స్ అకాడమీ న్యూఢిల్లీ ఫెలోషిప్, నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అలహాబాద్ ఫెలోషిప్, కెరీర్ అభివృద్ధి కోసం జాతీయ బయోసైన్స్ అవార్డు బయోటెక్నాలజీ విభాగం భారత ప్రభుత్వం, సర్ సివి రామన్ అవార్డు, రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ బయోటెక్నాలజీ కెరీర్ ఫెలోషిప్, ఉష జర్నల్ ఆఫ్ బయో సైన్స్ యొక్క సంపాదక మండలిలో పనిచేశారు ఆమె జర్నల్ ఆఫ్ జెనెటిక్ కు అసోసియేట్ ఎడిటర్ గా పని చేస్తున్నారు ఈరోజు ఉష విజయ రాఘవన్ గారి

ఉషా విజయరాఘవన్




ఉషా విజయరాఘవన్

జన్మదిన సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ మీరు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని నిండు నూరేళ్లతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోఆర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి

# మేజర్ దుర్గామల్ల గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు స్వర్గస్తులు మేజర్ దుర్గామల్ల గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం దుర్గా మల్లా గారి జననము, 1 జూలై 1913 రోజున మరణము 25 ఆగస్టు 1944 రోజున భారత స్వాతంత్ర పోరాటం కోసం తన ప్రాణాలను అర్పించిన ఇండియన్ నేషనల్ ఆర్మీ ఐఎన్ఏ లోని భారతీయ గూర్కాలలో మొదటి గురక సైనికుడు మల్ల గూర్కాలలోని ఠాకూరి వర్గానికి చెందిన వాడు పుట్టింది, 1 జూలై 1913 డెహ్రాడూన్ బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము 25 ఆగస్టు 1944 వయస్సు 31 సంవత్సరంలో మరణ స్థలము ఢిల్లీ బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణానికి కారణం ఉరిశిక్ష వృత్తి భారత స్వాతంత్ర సమరయోధుడు సైన్యం దీనికి ప్రసిద్ధి చెందింది భారత స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖ కార్యకర్త మరియు అమరవీరుడు భారత జాతీయ సైన్యంలోని అంశాలను పునర్వ్యస్తీకరించడం శీర్షిక ఆజాది హింద్ ఇండియన్ నేషనల్ ఆర్మీ మేజర్ జీవిత భాగస్వామి శారదా దేవి తల్లి పార్వతి దేవి చే చెత్రి బాల్యం మల్ల 1913 జూలైలో డెహ్రాడూన్ సమీపంలోని దోయివాలాలో భారతీయ గూర్కాలకు చెందిన ఒక ఛత్రి కుటుంబంలో జన్మించినాడు ఆయన నవంబర్ చుబేదార్ గంగారాం మల్లా గారి పెద్ద కుమారుడు 1930లో మహాత్మా గాంధీ దండి మార్చ్ ద్వారా దేశ ప్రజలను స్వాతంత్రం కోసం నడిపిస్తున్నప్పుడు మల్ల తొమ్మిదవ తరగతి విద్యార్థిగా ఉన్నారు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఆయన చేసిన బహిరంగ ప్రకటనలతో అందరి దృష్టిని ఆకర్షించారు 18 ఏళ్ల వయసులో ఆయన ధర్మశాలకు వెళ్లి 2/1 గూర్కా రైఫిల్స్ లో చేరాడు ఆయన దేశభక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ యొక్క ఇండియన్ నేషనల్ ఆర్మీకి ఆయనను దగ్గర చేసింది సహకారం 1942లో మల్ల ఐ ఎన్ ఏ లో చేరాడు అతని నైపుణ్యాలు మరియు విధిపట్ల అంకితభావం అతని మేజర్ హోదాకు ఎదిగేలా చేశాయి మరియు అతన్ని ఐ ఎన్ ఏ ఇంటిలిజెన్సులో పనిచేయమని కోరారు అతను శత్రువు గురించి సమాచారం సేకరిస్తుండగా 1944 మార్చి 27న కోహిమాలో పట్టుబడ్డాడు న్యూఢిల్లీలోని రెడ్ ఫోర్ట్ లోని కోర్టు ఆఫ్ ట్రయల్ అతనికి మరణశిక్ష విధించింది అయితే మరణశిక్షను అమలు చేయడానికి ముందు అధికారులు దేశద్రోహాన్ని అంగీకరించేలా అతనిపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నించారు అతని భార్యను జైలు గదికి తీసుకొచ్చారు కానీ మల్ల ఆ ఒత్తిడికి లొంగలేదు నేను చేస్తున్న త్యాగం వృధా కాదు భారతదేశానికి స్వేచ్ఛ లభిస్తుంది నాకు పూర్తి నమ్మకం ఉంది ఇది జరగడానికి ఎంతో సమయం పట్టదు శారద చింతించకు కోట్లాది హిందుస్తానీలు నీతో ఉన్నారు అని మల్ల తన భార్యతో అన్నారు తన భార్యతో ఆయన పలికిన చివరి మాటలు ఇవే వ్యక్తిగత జీవితం 1945లో మల్ల హిమాచల్ ప్రదేశ్ లోని ధర్మశాల శ్యాం నగర్ కు చెందిన శారదా మల్లాను వివాహం చేసుకున్నాడు వివాహం జరిగిన మూడు రోజుల తర్వాత మల్లాను అతని ప్రధాన కార్యాలయానికి తిరిగి పిలిపించి విదేశాలకు వెళ్ళమని ఆదేశించారు ఢిల్లీ జిల్లా జైలులో తన ఉరిశిక్షకు కొద్దిసేపటి ముందు అతను తన భార్యను మళ్ళీ కలిశాడు మేజర్ దుర్గా మల్లాను ఉరి తీశారు మల్లను గౌరవించడానికి భారతీయ గోర్క పరిషత్ భారతీయ గోర్కల జాతీయ సమస్త విరాళంగా ఇచ్చిన విగ్రహాన్ని 2004లో ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పార్లమెంటు హౌస్ కాంప్లెక్స్ లో ఆవిష్కరించారు ఉపరాష్ట్రపతి బైరాన్ సింగ్ షెకావత్ లోక్సభ స్పీకర్ సోమనాథ్ చటర్జీ మరియు ఇతర ప్రముఖులు హాజరయ్యారు అతనిని ఉరి తీసిన రోజు ఆగస్టు 25 తేదీని భారతదేశమంతటా గోర్కాలు




బలిదాన్ లేదా దివస్ లేదా అమరవీరుల దినోత్సవం గా పాటిస్తారు డార్జిలింగ్ జిల్లాలోని గని దురా గ్రామంలో మరియు డార్జిలింగ్ మునిసిపాలిటీ ముందు మల్ల విగ్రహాలను ఏర్పాటు చేశారు ఈరోజు స్వర్గీయ దుర్గామల్ల గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జెఏసి గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ సంఘ బాలు గారిచే శ్రమశక్తి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి

# డిజిటల్ పేమెంట్ జర్నీలో యూపీఐ టర్నింగ్ పాయింట్

దశాబ్దం క్రితం ప్రారంభమైన యూపీఐ దేశ డిజిటల్ చెల్లింపుల ప్రయాణంలో ఓ చారిత్రక మైలురాయని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. 2016 ఆగస్టు 25న ప్రారంభమైన యూపీఐ నేడు దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు, ఆర్థిక సమ్మిళిత సాధనకు వెన్నెముకగా నిలిచిందని మోదీ వెల్లడించారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (యూపీఐ) ప్రారంభమై పదేళ్లు పూర్తయిన సందర్భంగా విస్తృతి, ప్రజల్లోకి చేరిన తీరు ప్రతి భారతీయుడు గర్వపడే అంశమని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం యూపీఐ ప్రారంభం కావడం దేశ డిజిటల్ చెల్లింపుల ప్రయాణంలో కీలక మలుపుగా నిలిచిందని 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టులో తెలిపారు. యూపీఐని ఉపయోగించడం ద్వారా తమకు ఎదురైన అనుభవాలను పంచుకోవాలని, ఇది తమ రోజువారీ జీవితాలను ఎలా మార్చిందో వివరించాలని ప్రజలను ప్రధాని కోరారు.

### పదేళ్లలో భారీ వృద్ధి

నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) అభివృద్ధి చేసిన యూపీఐ ప్రస్తుతం దేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో కీలక భాగంగా మారింది. ప్రారంభమైన సమయంలో పరిమిత స్థాయిలో ఉన్న ఈ సేవ, ఇప్పుడు దేశంలోని కోట్లాది మంది రోజువారీ లావాదేవీలకు ప్రధాన సాధనంగా మారింది. గత పదేళ్లలో యూపీఐ లావాదేవీల సంఖ్య, వాటి విలువ రెండింటిలోనూ భారీగా వృద్ధి నమోదైంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, 2016-17 ఆర్థిక సంవత్సరంలో యూపీఐ ద్వారా 1.78 కోట్ల లావాదేవీలు మాత్రమే జరిగాయి. 2025-26 నాటికి ఆ సంఖ్య 24,162 కోట్లకు పైగా పెరిగింది. అంటే కేవలం పదేళ్లలో లావాదేవీల సంఖ్య దాదాపు 13 వేల రెట్లు పెరిగింది. అదే సమయంలో లావాదేవీల మొత్తం విలువ కూడా అనూహ్యంగా పెరిగింది. 2016-17లో రూ.0.07 లక్షల కోట్లుగా ఉన్న లావాదేవీల విలువ, 2025-26 నాటికి సుమారు రూ.314 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది 4 వేల రెట్లకు పైగా పెరుగుదల అని చెప్పింది.

### 11 దేశాల్లో సేవలు

భారత్లో విజయవంతమైన యూపీఐ ఇప్పుడు అంతర్జాతీయంగానూ విస్తరిస్తోంది. ప్రస్తుతం 11 దేశాల్లో ఈ చెల్లింపు వ్యవస్థ అందుబాటులో ఉంది. గ్రీస్, మాల్దీవులు తాజాగా యూపీఐ సేవలను స్వీకరించిన దేశాలుగా నిలిచాయి. భూటాన్, నేపాల్, సింగపూర్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్, శ్రీలంక, మారిషస్, ఖతార్ వంటి దేశాల్లోనూ యూపీఐ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీంతో విదేశాల్లో ఉన్న భారతీయులు, ఆయా దేశాల్లోని వినియోగదారులు సరిహద్దులు దాటి డిజిటల్ చెల్లింపులు చేసే అవకాశం ఏర్పడింది.

### జులైలోనే రూ.29.87 లక్షల కోట్ల లావాదేవీలు

యూపీఐ వినియోగం ఎంత భారీ స్థాయికి చేరిందో తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2026 జులై నాటికి యూపీఐ నెట్వర్క్లో 741 క్రియాశీల బ్యాంకులు ఉన్నాయి. ఆ ఒక్క నెలలోనే 2365.8 కోట్ల లావాదేవీలు ప్రాసెస్ అయ్యాయి. వీటి మొత్తం విలువ రూ.29.87 లక్షల కోట్లుగా నమోదైంది. చిన్న మొత్తాల నుంచి భారీ చెల్లింపుల వరకు వివిధ అవసరాలకు యూపీఐని ప్రజలు ఉపయోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్త రియల్టైమ్ చెల్లింపుల్లోనూ యూపీఐ తన ప్రత్యేకతను చాటుకుంది. 2024లో ప్రపంచవ్యాప్తంగా జరిగిన రియల్టైమ్ చెల్లింపు లావాదేవీల్లో యూపీఐ వాటా దాదాపు 49 శాతంగా ఉంది. రిటైల్ డిజిటల్ చెల్లింపుల వృద్ధిపై అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) విడుదల చేసిన నివేదికలోనూ భారత్ సాధించిన పురోగతిని ప్రముఖంగా ప్రస్తావించింది.

## అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ బాణాల సునంద శ్రీనివాస్ ఉప సర్పంచ్ బైండ్ల బాలరాజ్



**మహన్ న్యూస్, దుబ్బాక, ఆగస్టు 25:** దుబ్బాక మండలం పరిధిలోని గంభీర్ పూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాణాల సునంద శ్రీనివాస్.ఉపసర్పంచ్ బైండ్ల బాలరాజ్. పంచాయతీ సెక్రెటరీ మల్లారెడ్డి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణ గారి శ్రీనివాస్ రెడ్డి. చేపూరి నర్సింలు గౌడ్. వార్డ్ మెంబర్లు ఆశనుల్లా దేవా గౌడ్.మ్యాదరి స్వామి. లచ్చగారు నరసింహారెడ్డి. పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవడం భినందనీయమన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత పారదర్శకంగా, సులభంగా ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం,గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు,అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఎన్నికల వ్యవస్థ పారదర్శకంగా ఉంది

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నిర్వహించడానికి ఎన్నికల సంఘానికి ధైర్యం, ఓటర్ల నుంచి బలమైన సహకారం రెండూ అవసరమని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తెలిపారు. ఈ సహకారం వల్లే కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఇతర దేశాల నుంచి గుర్తింపు పొందగలిగిందని పేర్కొన్నారు. ఎస్ఐఆర్కు ఓటర్ల నుంచి సహకారం పుష్కలంగా లభించిందన్నారు. లఖ్నవూలో ఎన్నికల సంఘం నిర్వహించిన 'ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్, ECINET' జరిగిన రెండో ప్రాంతీయ సదస్సులో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. "ఎస్ఐఆర్ నిర్వహణకు ఎన్నికల సంఘానికి ధైర్యం మాత్రమే కాదు. ఓటర్ల సహకారం కూడా అవసరం. ఎస్ఐఆర్ నిర్వహణకు ఈసీకి ఓటర్ల నుంచి ఆ సహకారం పుష్కలంగా లభించింది. అందుకే ప్రస్తుతం ఇతర దేశాలు భారత ఎన్నికల సంఘం వైపు చూస్తున్నాయి. ఈసీఐ నుంచి ఎంతో నేర్చుకుంటున్నాయి, ప్రశంసిస్తున్నాయి. అలాగే తమ దేశాల్లో కూడా ఇలాంటి ఎన్నికల విధానాలను అమలు చేయాలని భావిస్తున్నాయి. ఎన్నికల ప్రక్రియలపై అవగాహనను పెంపొందించడానికి, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఎలక్టోరల్ లిటరసీ క్లబ్స్ చాలా అవసరం." భారతదేశంలో ఎన్నికలు రాజ్యాంగం, చట్టం, కేంద్ర ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన సూచనల ప్రకారం జరుగుతాయని జ్ఞానేశ్ కుమార్ వివరించారు. అలాగే అన్ని దశల్లో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి ప్రతినిధుల పర్యవేక్షణలో పారదర్శకంగా ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు. దేశ ఎన్నికల విధానం, ప్రజాస్వామ్య విలువలు, ఓటర్ల నమోదు, పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియలు, అలాగే భారత ఎన్నికల సంఘం పాత్ర, పనితీరు గురించి విద్యార్థులు, యువ ఓటర్లకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని జ్ఞానేశ్ కుమార్ నొక్కి చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో యువ ఓటర్ల నమ్మకం, అవగాహనతో కూడిన భాగస్వామ్యం ప్రజాస్వామ్య భవిష్యత్తుకు ఒక పెట్టుబడి అని జ్ఞానేశ్ కుమార్ వెల్లడించారు. దేశంలో ఎన్నికల వ్యవస్థ పారదర్శకతతో కూడుకున్నదని తెలిపారు. లఖ్నవూ, ఉత్తర్ప్రదేశ్ ఓటర్లు చాలా చైతన్యవంతులని కొనియాడారు. అలాగే లఖ్నవూ నగరంతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు. ఉన్నత విద్య కోసం ఐఐటీకి వెళ్లే ముందు తాను లఖ్నవూలోనే చదువుకున్నానని స్పష్టం చేశారు. చాలా కాలం తర్వాత ఉత్తర్ప్రదేశ్ ఓటర్లకు ఒక సందేశాన్ని అందించడానికి తాను లఖ్నవూకి తిరిగి వచ్చానని చెప్పారు.

### ఈవీలం గురించి ఏమన్నారంటే?

ఈవీఎంలపై వచ్చిన ఆరోపణలపైనా భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ స్పందించారు. ఈవీఎంలను ప్రభుత్వ రంగ సంస్థలే తయారు చేస్తాయని చెప్పారు. వాటికి ఇంటర్నెట్, బ్లూటూత్, వైఫై కనెక్టివిటీ లాంటి సదుపాయాలు ఏవీ ఉండవని వెల్లడించారు. దేశంలో సుమారుగా 97 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘంతో కోటి 80 లక్షల మంది పనిచేస్తున్నారని వివరించారు. ప్రస్తుత సోషల్ మీడియా కాలంలో విద్యార్థులు ఏదైనా సమాచారాన్ని నమ్మే ముందు లేదా ఇతరులతో దాన్ని పంచుకునే ముందు కచ్చితంగా దాని మూలాలను, ప్రామాణికతను సరిచూసుకోవాలని కోరారు. "దేశంలో దాదాపు 100 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న ఓటర్ల కోసం ఎన్నికలు నిర్వహించడం ఒక భారీ టాస్కలా ఉంటుంది. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు వీలుగా పెద్ద సంఖ్యలో అధికారులు, ఉద్యోగాలు రేయింబవళ్లు శ్రమిస్తారు. యువత ఈ ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలి. 18 ఏళ్లు నిండిన విద్యార్థులంతా ఓటర్లుగా నమోదు చేసుకోవాలి. ఎన్నికల సంఘం తన డిజిటల్ ప్లాట్ఫారమ్ల ద్వారా ఓటర్ల నమోదు కోసం వీలు కల్పిస్తోంది. యువత ఓటర్లుగా మారడమే కాకుండా, తమ కుటుంబ సభ్యులను, స్నేహితులను కూడా ఎన్నికల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలి. దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తుకు యువత అత్యంత కీలకమైన చోదక శక్తి. యువత అవగాహనతో ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటే, ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతమవుతుంది" అని జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు.

## భారత్లో పెరుగుతున్న శ్వాసకోశ వ్యాధులు

### 98% కేసులకు హెచ్1ఎన్1 వైరస్ రకమే కారణం: ఐసీఎంఆర్

భారతదేశంలో ప్రస్తుతం వ్యాప్తిలో ఉన్న శ్వాసకోశ వ్యాధులకు హెచ్1ఎన్1 వైరస్ రకమే ప్రధాన కారణమని భారత వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) డైరెక్టర్ జనరల్ రాజీవ్ బాల్? మంగళవారం వెల్లడించారు. తాము పరీక్షించిన ఇన్ఫ్లూయెంజా-ఏ కేసుల్లో దాదాపు 98 శాతం ఈ వైరస్ రకానికే చెందినవని ఆయన తెలిపారు. వైరస్ల వ్యాప్తిని ఎప్పటికప్పుడు కనిపెట్టేందుకు, భారతదేశం ఒక బహుళ అంచెల, రియల్ టైమ్ వ్యాధి నిఘా నెట్?వర్క్?ను ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. ఈ నిఘా వ్యవస్థ రాష్ట్ర స్థాయి డేటాను 'సమీకృత ఆరోగ్య సమాచార వేదిక' (ఐహెచ్ఐపీ), 'జాతీయ వ్యాధి నియంత్రణ కేంద్రం(ఎన్సీడీసీ)తో అనుసంధనం చేస్తుందని తెలిపారు. దీనితోపాటు ఐసీఎంఆర్? నేరుగా ఆసుపత్రుల నుంచి సేకరించిన శాంపిల్స్ ద్వారా హెచ్1ఎన్1 వంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల పెరుగుదలను తక్షణమే గుర్తించి, నివారణ చర్యలు తీసుకుంటుందని అన్నారు. "దేశంలో ఏ వైరస్ ఎలా వ్యాప్తి చెందుతుందో మనకు ఎలా తెలుస్తుంది? కొవిడ్ తర్వాత, భారతదేశంలో ఏ సమయంలో ఏం జరుగుతుందో రియల్? టైమ్?లో గుర్తించే సామర్థ్యాన్ని మనం పెంచుకున్నాం. మేము బహుళ స్థాయిల్లో నిఘా పెడతాం. మొదట ఐహెచ్?ఐపీ, ఎన్?సీడీసీ నిఘా ద్వారా అన్ని రాష్ట్రాల నుంచి ఇన్ఫెక్షన్ల సమాచారం వస్తుంది. దాన్ని మేము తీసుకుంటాం. వారి ల్యాబ్?ల నుంచి వచ్చిన నివేదికలు కూడా

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551